# Vice President of India visited the UAE to convey condolences on passing away of HH Sheikh Khalifa bin Zayed Al Nahyan

May 15, 2022

# గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మరణంపై సంతాపాన్ని తెలియజేడానికి యూఏఈని సందర్శించిన భారత ఉప రాష్ట్రపతి

మే 15, 2022

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) మాజీ అధ్యక్షుడు మరియు అబుధాబి దేశాధినేత గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ విషాద మరణంపై భారత ప్రభుత్వం తరఫున యూఏఈ నాయకత్వానికి సంతాపాన్ని తెలియజేయడానికి, 2022 మే 15న ఉప రాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు యూఏఈని సందర్శించారు.

యూఏఈలో ఈ రోజు మధ్యాహ్నం అడుగుపెట్టిన ఉప రాష్ట్రపతి నేరుగా ముష్రిఫ్ ప్యాలెస్‌కు వెళ్లి, యూఏఈకి కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు గౌరవనీయ షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు, రాజ కుటుంబానికి అలాగే మొత్తం యూఏఈ నాయకత్వానికి తన సంతాపాన్ని తెలియజేశారు.

రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ మరియు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తరఫున కూడా ఉప రాష్ట్రపతి సంతాపాన్ని తెలియజేశారు అలాగే ఈ క్లిష్ట సమయంలో భారత్ మరియు తమ దేశ ప్రజలు యూఏఈకి అండగా ఉంటారని ఆయన పునరుద్ఘాటించారు.

గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ నాయకత్వంలో భారత్-యూఏఈ సంబంధాలు ఇరు దేశాల ప్రజల పరస్పర ప్రయోజనాల కోసం బాగా వృద్ధి చెందాయని ఉప రాష్ట్రపతి గుర్తు చేసుకున్నారు. అలాగే యూఏఈలో భారీ సంఖ్యలో ఉన్న భారతీయ పౌరుల పట్ల ఆయన అసాధారణమైన శ్రద్ధ తీసుకున్నారు, అందుకే భారతీయులకు ఆయనంటే ఎనలేని గౌరవం.

అంతక్రితం, భారత్ తరఫున సంతాపాన్ని వ్యక్తం చేయడానికి 2022 మే 14న విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ న్యూఢిల్లీలోని యూఏఈ రాయబార కార్యాలయాన్ని సందర్శించారు. 2022 మే 14న భారత్ జాతీయ సంతాప దినాన్ని కూడా పాటించింది.

యూఏఈ మూడవ అధ్యక్షుడిగా ఎన్నికైన గౌరవనీయ షేక్ మహమ్మద్‌కు ఉప రాష్ట్రపతి తన అభినందనలను కూడా తెలిపారు. ఆయన సంరక్షణ మరియు నాయకత్వంలో, ఇరు దేశాలు సరికొత్త ఇంకా వైవిధ్యమైన రంగాల్లో తమ చరిత్రాత్మక, సమగ్ర వ్యూహాత్మక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడాన్ని కొనసాగిస్తాయని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఈ పర్యటనలో ఉప రాష్ట్రపతి వెంట యూఏఈలోని భారతీయ రాయబారి, ఉప రాష్ట్రపతి సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ (గల్ఫ్) ఇంకా భారత ప్రభుత్వానికి చెందిన ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు.

**అబుధాబి**

**మే 15, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.